

హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.
* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము . . . . . . . 1
2. ఇశ్రాయేలు వంశము ఐగుప్తునందు అభివృద్ధి చెందుట . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము

యోసేపు జీవితచరిత్ర ఆదికాండము చివరి పదమూడు అధ్యాయాలలో వ్రాయబడింది. దాదాపు 90 సంవత్సరముల కాలాన్ని ఆ అధ్యాయాలు వివరిస్తాయి. యోసేపు జీవితాన్ని వివరించడానికి ముందుగా ఆ అధ్యాయాలు మనము జాగ్రత్తగా చదవాలి. యోసేపు జీవితంలో ప్రతి పరిస్థితిలో దేవునిసహాయము మనము చూడగలము. కరవు సమయములో యోసేపు తన కుటుంబాన్ని రక్షించగలిగాడు. యోసేపు క్రీస్తుకు గుర్తుగా ఉన్నాడు. యోసేపు తండ్రిచేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రినుండి దూరం చేయబడ్డాడు. తనను ద్వేషించే వారిచేత ఎన్నోహింసలుపొంది చెరసాలలో వేయబడి చనిపోయేస్థితికి వచ్చినా దేవుని యందలి విశ్వాసాన్ని వదిలిపెట్టలేదు. మరణమును తప్పించుకుని తిరిగి చెరసాల నుండి బయటకు వచ్చాడు. ఐగుప్తుదేశములో ఎంతో గొప్ప స్థానంలో ఉంచబడ్డాడు. ఐగుప్తులో తనకు కలిగిన అధికారాన్ని బట్టి తన కుటుంబపువారు కరవుచేత మరణించకుండా కాపాడాడు. వారికి అందరికీ ఎన్నో బహుమానాలు కూడా ఇచ్చాడు.

ప్రభువైన యేసు కూడా తన తండ్రియైన దేవుని చేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రికి దూరమయ్యాడు. దుష్టుల చేత ఎన్నెన్నో శ్రమలను పొంది సిలువ వేయబడి తిరిగి లేచి పరలోకమునకు ఎక్కిపోయాడు. యేసు పరలోకమునందు ఆసీనుడై నిత్యమరణము నుండి పురుషులను ,స్త్రీలను, బాలురను, బాలికలను తప్పిస్తూ తన ఆశీర్వాదాలను అందరికి అనుగ్రహిస్తున్నాడు.

యోసేపు జీవితం ఎంతో ఆసక్తిగా, ప్రేరేపించేదిగా ఉంటుంది. యోసేపు ఎదుర్కొన్న పరిస్థితులన్నింటిలో కూడా దేవుడు అతనికి తోడుగా ఉన్నాడు అనే విషయం పిల్లలకు పదేపదే గుర్తు చేయాలి. ప్రభువు మనందరి జీవితాలలో జరిగే విషయాలలో తోడుగా ఉంటూ, అన్నింటిని మన మంచికొరకు తన మహిమకొరకు జరిగిస్తాడు.

ఇశ్రాయేలీయులు 430 సంవత్సరములు ఐగుప్తు దేశములో బానిసలుగా జీవించారు. నిర్గమకాండములో మోషేను గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయుల పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికను అబ్రాహాముతో నిబంధన చేసినప్పటి నుండి మనము గుర్తించవచ్చు. యోసేపు జీవితం చరిత్రలో ఒక భాగం. దేవుడు వాగ్దానములు నెరవేర్చేవాడు అనే విషయాన్ని కూడా మనము ఈ పాఠాల ద్వారా నేర్చుకొనవచ్చు.

ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి తిరిగి కనానుదేశమును రప్పించుటకు దేవుడు మోషేను నాయకుడిగా ఎన్నుకున్నాడు. ఈ విషయాన్ని దేవుడు ముందుగానే అబ్రాహామునకు వాగ్దానం చేశాడు( ఆది. 17: 7,8). మోషే కూడా రక్షకునిగా,యాజకునిగా, నాయకునిగా ఉండి క్రీస్తుకు మాదిరియై ఉన్నాడు. చిన్న బిడ్డ గా ఉన్నప్పుడు క్రీస్తువలె మోషే కూడా మరణము నుండి తప్పించబడ్డాడు.

# అధ్యాయము 2: ఇశ్రాయేలు వంశము ఐగుప్తునందు అభివృద్ధి చెందుట

**ఆదికాండము 15:5-14; నిర్గమ 1:18; అ.కా.7:2-18; కీర్తనలు 105:1-25**

**ఉదేశము/లక్ష్యము**: దేవుడు తన వాగ్దానము చొప్పున అబ్రాహాము సంతతిని అధికముగా విస్తరింపచేశాడు అని చూపుట. దేవుడు క్రైస్తవులకు బైబిల్ లో ఎన్నో వాగ్దానాలు అనుగ్రహించాడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: కుటుంబములోని పితరుల గురించి తెలుసుకోవాలి అనే ఆశ అందరూ కలిగి ఉంటారు. మనకు దొరికిన సమాచారము అంతా పరిశీలించి కొన్ని వందల సంవత్సరాల పూర్వమునుండి మన వంశపు వారు ఎవరు అని తెలుసుకుంటుంటాము. పూర్వపు దినములలో ఇప్పటి కంటే ఎక్కువ సంతానం కలిగి ఉండేవారు గనుక ఎంతో పెద్ద వంశావళి కలిగి ఉండేవారు. ఒక్క కుమారునితో ప్రారంభమైన అబ్రాహాము సంతానము లక్షల కొలది విస్తరించింది.

**అబ్రాహాము(ఆది 12:1-7)**:

అత్యధికముగా విస్తరించిన ఆ కుటుంబమునకు అబ్రాహాము మూలపురుషుడు. అబ్రాహాము, అతని భార్య శారా ప్రభువును ఎంతగానో ప్రేమించే వారు. దేవుడు ఒక దినము అబ్రాహాము నివసిస్తున్న ప్రదేశమును వదిలిపెట్టి తాను చూపించబోవు దేశమునకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు. ప్రభువు మాటకు వారిరువురూ లోబడి తమకున్న సమస్తమును తీసుకుని ఆ దేశమును విడిచిపెట్టి ప్రయాణం సాగించారు. వారు వెళ్ళిన ప్రాంతం కనాను దేశము.

అబ్రాహాము సంతానము అధికముగా విస్తరిస్తారు, కనాను దేశమును వారు స్వా ధీన పరుచుకుంటారు అని దేవుడు అబ్రాహాముకు ప్రత్యేకమైన వాగ్దానములు అనుగ్రహించాడు. ప్రభువైన యేసు కూడా అబ్రాహాము వంశము నందు జన్మిస్తాడు అని చెప్పాడు.

దేవుడు అంత అద్భుతమైన వాగ్దానములు చేసినప్పటికి తమకు ఎందుకు సంతానము కలుగలేదు అని అబ్రాహాము ఆశ్చర్యపడే వాడు, కాని దేవుడు తప్పక తన వాగ్దానములు నెరవేరుస్తాడు అని విశ్వసించేవాడు. దేవుడు అబ్రాహాముకు తన వాగ్దానములను గురించి అనేకసార్లు గుర్తు చేసేవాడు. లెక్కించుటకు సాధ్యము కాని ఇసుక రేణువులు, నక్షత్రముల వలె నీ సంతానమును అభివృద్ధి పరచెదను అని దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేశాడు(ఆది 15:5). సంవత్సరములు గడిచిపోతున్నా వారికి సంతానము కలుగలేదు. వారిరువురూ ఎంతో వృద్ధాప్యములో ఉన్నారు గనుక సంతానము కలగడం అసాధ్యము అని వారు అనుకున్నారు. దేవుడు తన వాగ్దానములు మరిచిపోయాడా? కాని దేవునికి అసాధ్యమైనది ఏది లేదనికూడా వారికి తెలుసు. ఎంతో అసాధ్యముగా కనిపించినప్పటికి, 25 సంవత్సరములు ఎదురు చూచిన తరువాత దేవుడు ఇస్సాకును వారికి కుమారునిగా అనుగ్రహించాడు. ఎంత గొప్ప అద్భుతం! ఇస్సాకు ఎంత ప్రత్యేకమైన కుమారుడు. అబ్రాహాము, శారాలకు దేవుడు చేసిన వాగ్దానం ప్రకారము ఇస్సాకు జన్మించాడు. దేవుడు తన వాగ్దానము నెరవేర్చాడు. అబ్రాహాము, శారాలు ఎంతో సంతోషంతో దేవునికి కృతజ్ఞతలు తెలిపారు.

**అబ్రాహాము కుటుంబము వృద్ధి పొందుట**:

ఇస్సాకు పెద్దవాడైన తరువాత రిబ్కాను వివాహము చేసుకున్నాడు. అబ్రాహాముకు చేసిన విధముగానే ఇస్సాకుకు కూడా దేవుడు వాగ్దానం చేశాడు (ఆది 26 3-4). ఇస్సాకు రిబ్కాలకు ఏశావు యాకోబు అను ఇద్దరు కుమారులు కలిగారు. యాకోబుకు 12 మంది కుమారులు, కుమార్తెలు జన్మించారు. వారి సంతానము ఎంతో విస్తరించసాగింది. వారు కనాను దేశములోనే నివసిస్తున్నారు. దేవుని వాగ్దానములు అన్నీ నెరవేరుతున్న సమయములో ప్రభువు వారిని కనాను దేశము నుండి ఐగుప్తునకు నడిపించాడు.

**అబ్రాహాము కుటుంబం ఐగుప్తులో నివసించుట**:

యోసేపును గురించి మీకు గుర్తుందా? అతని సహోదరులు యోసేపును బానిసగా అమ్మివేశారు. అతడిని అక్కడ నుండి ఐగుప్తు దేశమునకు తీసుకుని వెళ్లారు. యోసేపు ఎంతో కష్టమైన పరిస్థితులలో ఉన్నప్పటికి దేవుడు ఒక ప్రత్యేకమైన ఉద్దేశముతో అతనిని ఐగుప్తుకు నడిపించాడు. ఆ దేశంలో గొప్ప కరువు వస్తుంది అని ప్రభువు యోసేపుకు

బయలు పరిచాడు గనుక యోసేపు సాధ్యమైనంత ధాన్యమును సమకూర్చి, నిలువ చేసి అందరికి ఆహారము దొరుకునట్లు చేశాడు. ధాన్యము కొరకు కనాను దేశమునుండి యోసేపు సహోదరులు ఐగుప్తుకు వెళ్ళిన విషయము గుర్తుంది కదూ! యోసేపు సహోదరులు అతని ఎదుట సాగిలపడినట్లు మనము తెలుసుకున్నాము. కరవునుండి బయటపడునట్లు తన సహోదరులను కుటుంబాలతో కలిసి తన దగ్గరకు వచ్చునట్లు యోసేపు చేసాడు. కనాను దేశమునుండి ఐగుప్తునకు వచ్చిన యాకోబు సంతతివారు డెబ్బదిమంది.

యోసేపును చూడాలని ఎంతో ఆశ ఉన్నప్పటికి, తాను నివసిస్తున్న కనాను దేశము విడిచిపెట్టి వెళ్ళుటకు యాకోబు ఎంతో బాధపడి ఉండవచ్చు. దేవుడు వాగ్దానం చేసి నడిపించిన దేశమును వదలి ఐగుప్తునకు వెళ్ళవలసి రావడం యాకోబుకు అర్థం కాలేదు. దేవుడు ఎందుకు ఇలాంటి పరిస్థితులను అనుమతించాడో అని యాకోబు ఎంతో ఆలోచించి ఉండవచ్చు. యాకోబు ఐగుప్తుకు బయలుదేరుతున్న సమయములో దేవుడు రాత్రి దర్శనమందు ప్రత్యక్షమై - " నేనే దేవుడను, నీ తండ్రి దేవుడను ఐగుప్తు నకు వెళ్ళుటకు భయపడకుము. అక్కడ నిన్ను గొప్ప జనముగా చేసెదను. నేను ఐగుప్తునకు నీతో కూడా వచ్చెదను. అంతేకాదు నేను నిశ్చయముగా నిన్ను తిరిగి తీసికొని వచ్చెదను" అని చెప్పాడు. ఐగుప్తుకు వెళ్ళిన తరువాత 17 సంవత్సరములకు యాకోబు అక్కడ చనిపోయాడు. చనిపోవుటకు ముందు యాకోబు యోసేపుతో - "నన్ను ఐగుప్తులో పాతిపెట్టకుము. నా పితరులతో కూడ నేను పండుకొనునట్లు ఐగుప్తులోనుండి నన్ను తీసుకొని పోయి వారి సమాధిలో నన్ను పాతిపెట్టుము" అని చెప్పాడు. యోసేపు కూడా ఐగుప్తులోనే చనిపోయాడు. చనిపోవుటకు ముందు యోసేపు తన సహోదరులతో - "నేను చనిపోవుచున్నాను దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చి, ఈ దేశములోనుండి తాను అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో ప్రమాణము చేసి ఇచ్చిన దేశమునకు మిమ్మును తీసుకొనిపోవును. అప్పుడు మీరు నా ఎముకలను ఇక్కడనుండి తీసికొని పోవలెను" అని ప్రమాణము చేయించుకున్నాడు. యోసేపు మాటలను బట్టి అబ్రాహాము, ఇస్సాకు,యాకోబులతో దేవుడు చేసిన వాగ్దానాలు యోసేపు కూడా విశ్వసించాడు అని మనము గ్రహించవచ్చు (హెబ్రీ11: 22).

**ఇశ్రాయేలీయులు ఐగుప్తులో బానిసలుగా జీవించుట**:

అబ్రాహాము వంశము అభివృద్ధి చెందుట మొదలుపెట్టింది. 70 మందితో ఐగుప్తుకు వచ్చినవారి కుటుంబము దాదాపు 20 లక్షల సంఖ్యకు చేరుకుంది. వారు ఐగుప్తులో ఇశ్రాయేలు జనాంగము అని గుర్తించబడుతున్నారు. ఆకాశ నక్షత్రముల వలె విస్తరింప చేస్తాను అని దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానము నెరవేరింది.

కాని వారు ఐగుప్తు దేశమునందే నివసిస్తున్నారు. వారు దేవుడు తమకు వాగ్దానము చేసిన కనాను దేశమునకు తిరిగి ఎప్పుడు వెళ్తారు? దేవుడు వారిని ఐగుప్తు నుండి వెలుపలికి నడిపిస్తాడా?

దేవుడు వారిని అక్కడ నుండి బయటకు తీసుకొని రావడానికి దాదాపు నాలుగు వందల సంవత్సరములు పట్టింది. యోసేపును ఎరుగని క్రొత్త రాజు ఐగుప్తును పరిపాలించసాగాడు. అతడు ఎంతో క్రూరమైన వ్యక్తి. అతనికి యోసేపును గురించి తెలియదు గనుక ఒక క్రొత్త జనాంగము తన దేశమందు నివసించడానికి ఇష్టపడలేదు. వారు దేవుని చేత ఎన్నుకొనబడిన ఇశ్రాయేలు జనాంగముగా ప్రత్యేకించబడ్డారు. ఇశ్రాయేలు వారిని ఐగుప్తు రాజు అయిన ఫరో బానిసలుగా చేసుకున్నాడు. వారు ఎంతో కష్టపడి పని చేసేవారు. అక్కడ వారి జీవితాలు ఎంతో బాధతో కష్టాలతో నిండి ఉన్నాయి. దేవుడు వారిని మర్చిపోయి ఉంటాడు అని అనుకుంటున్నారా? లేదు, అంతా దేవుని ప్రణాళిక ప్రకారమే జరుగుతూ ఉంది. వారు 400 సంవత్సరములు దాసులుగా ఉంటారు అని దేవుడు ముందుగానే అబ్రాహాముతో చెప్పాడు(ఆది 15:13-14). దేవుడు వారిని కనాను దేశమునకు తీసుకొని వెళ్ళుటకు సమయము నిర్ణయించి, పరిస్థితులను సిద్ధపరుస్తున్నాడు. తన ప్రజలను వాగ్దాన దేశమునకు నడిపించుటకు దేవుడు గొప్ప నాయకుని ఏర్పరచిన విషయాలను మనము వచ్చేవారం తెలుసుకుందాము.

**సందేశము**: దేవుని వాగ్దానములన్నీ నెరవేరుట అబ్రాహాము,ఇస్సాకు,యాకోబులు తాము జీవించి ఉండగా చూడలేక పోయినప్పటికి, ప్రభువు తప్పక తన సమయమందు నెరవేరుస్తాడు అని విశ్వసించారు. తాను ఎన్నుకొనిన ఇశ్రాయేలీయులైన తన ప్రజల విషయములో దేవుడు అద్భుతమైన ప్రణాళికను కలిగి ఉన్నాడు అని వారు నమ్మారు.

యోసేపు ఐగుప్తులో ఉండుటకు ప్రభువే నడిపించాడు అని మనము చూశాము. ప్రభువే ఆ కరవు కూడా పంపినట్లు బైబిల్ లో వ్రాయబడింది (కీర్తనలు105:16). కరవు సమయములో తమ కుటుంబము చనిపోకుండునట్లు ప్రభువు

ముందుగానే తనను ఐగుప్తుకు పంపాడు అని యోసేపు తన సహోదరులకు చెప్పాడు(ఆది 45 :7-8). ప్రభువు చెప్పిన రీతిగానే వారు తమది కాని పరదేశములో నాలుగు వందల సంవత్సరములు దాసులుగా ఉండవలసి వచ్చింది. తరువాత వారిని తిరిగి వాగ్దాన భూమికి చేరుస్తాను అని దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేశాడు. దేవుని వాగ్దానములను అబ్రాహాము ఇస్సాకు యాకోబులు కూడా విశ్వసించారు. దేవుడు తన వాగ్దానాలన్నింటిని తప్పక నెరవేరుస్తాడు అని వారికి తెలుసు.

**అన్వయింపు**: దేవుడు బైబిల్ లో మనకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చాడు. పాత నిబంధనలో ప్రభువైన యేసును రక్షకునిగా భూమి మీదకు పంపుతాను అని దేవుడు ఎన్నోసార్లు వాగ్దానాలు చేశాడు. యేసు పుట్టుక గురించి ఎన్నో విషయాలు దేవుడు తెలియచేశాడు. అవి ఏ విధంగా నెరవేరాయో కొన్నింటిని చూద్దాము.

* ఆయన బేత్లెహేములో జన్మిస్తాడు - మీకా 5:2; లూకా 2:4 లో నెరవేరింది
* ఆయన కన్యక గర్భమునందు జన్మిస్తాడు - యెషయా 7:14; లూకా 1:26- 27 లో నెరవేరింది
* ఆయనలో ఎటువంటి దోషం లేకపోయినా మరణిస్తాడు - యెషయా 53:9; మత్తయి 27:57-60 లో నెరవేరింది
* ఆయన పునరుత్థానుడై తిరిగి లేస్తాడు - కీర్తన 16:10; మార్కు16:19 లో నెరవేరింది
* ఆయన పరలోకమునకు తిరిగి వెళ్తాడు - కీర్తన 68:18; మార్కు 16:19 లో నెరవేరింది

ప్రభువైన యేసు తిరిగి వస్తాడు అని కూడా దేవుడు వాగ్దానం చేశాడు. రెండవసారి ఆయన చిన్న పసి బాలుని వలె కాక, రాజుగా వస్తాడు అని దేవుడు చెప్పాడు. ప్రభువైన యేసు ప్రభావముతో, మహా మహిమతో, బూర శబ్దముతో, దూతలతో ఆకాశ మేఘారూఢుడై వస్తాడు అని బైబిల్ లో వ్రాయబడింది (మత్తయి 24:30 31; 2 పేతురు 3:10;ప్రకటన 20:12).

క్రైస్తవులు ఆ సమయము కొరకు ఎదురుచూస్తూ ఉంటారు. కాని దేవుని ప్రేమించని వారికి అది ఎంతో భయంకరమైన దినము. పిల్లలారా, దయచేసి ఈ విషయాన్ని గురించి ఆలోచించండి. బైబిల్ సత్యమైనది, దేవుని వాగ్దానములు నమ్మదగినవి. ప్రభువైన యేసు ఏ సమయంలోనైనా వస్తాడు గనుక మనము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. మీరు కూడా యేసుని చూచునట్లు క్రైస్తవ విశ్వాసులుగా మారాలి అని ప్రార్థించండి.

**ఉదాహరణ**: ప్రపంచములోని ప్రభుత్వాలు, మనుష్యులు ఎన్నో వాగ్దానాలు చేస్తుంటారు, కాని ఎన్నోసార్లు వాటి విషయంలో తప్పిపోతుంటారు. ఏ ప్రభుత్వం కూడా అన్ని వాగ్దానాలను నెరవేర్చలేదు, కాని దేవుడు తన వాగ్దానాల విషయములో నమ్మదగినవాడు. ఆయన ఎన్నడూ మాట తప్పనివాడు. ఎంత అద్భుతమైన విషయం! బైబిల్ లోని దేవుని వాగ్దానాల యందు క్రైస్తవులు విశ్వాసముంచుతారు. దేవుడు వారిని ఎంతమాత్రము నిరాశపరచడు. వాటన్నింటిని ఆయన తప్పక నెరవేరుస్తాడు.

**కంఠతవాక్యము**: వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు (హెబ్రీ 10 :23)

# ఐగుప్తులో ఇశ్రాయేలు జనాంగం అభివృద్ధి చెందింది



అబ్రాహాము




ఇస్సాకు



యాకోబుకు (ఇశ్రాయేలు) పన్నెండు మంది కుమారులు




వారందరూ ఐగుప్తులో యోసేపుతో కలిసి ఉండడానికి వెళ్లిపోయారు. దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేసినట్లే వారు 20 లక్షల జనాభా కలిగిన గొప్ప దేశంగా వృద్ధి చెందారు.



400 సంవత్సరాల తరువాత వారు కనానుకు మరల తిరిగి వస్తారని కూడా దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేసాడు.

# ఐగుప్తులో ఇశ్రాయేలు జనాంగం అభివృద్ధి చెందింది



అబ్రాహాము



ఇస్సాకు



యాకోబుకు (ఇశ్రాయేలు) పన్నెండు మంది కుమారులు



వారందరూ ఐగుప్తులో యోసేపుతో కలిసి ఉండడానికి వెళ్లిపోయారు. దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేసినట్లే వారు 20 లక్షల జనాభా కలిగిన గొప్ప దేశంగా వృద్ధి చెందారు.



400 సంవత్సరాల తరువాత వారు కనానుకు మరల తిరిగి వస్తారని కూడా దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేసాడు.

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హ | గ్గీ | ఆ | ఇ | జ్రా | యె | ల్ | శ | ఋ | ప | భ | షే | లా | భ | ప |
| లే | యా | త | భి | భి | ఋ | మ | న | షే | శ | సో | హ | రు | ర | ఏ |
| ప | ల్లు | భి | రో | జె | య | భి | ప | ధ | భ | ర | ఐ | గు | ప్తు | ఛ |
| భి | ఏ | క | ఘ | బూ | త | భ | య | హ | లే | లు | యో | శ | ఏ | ఆ |
| ధ | న | హో | ర | లూ | ఘ | ధ | మె | ఛ | యో | ఛ | సే | ఋ | ర | ర |
| రా | య | తు | ఇ | ను | య | గూ | రా | సె | బు | త | పు | శ | శ | ఛ |
| హే | మా | ఘ | ష్వీ | శ | ఘ | నీ | రి | రె | లే | వి | గో | ఆ | ఘ | త |
| లు | ను | ఏ | రీ | ఇ | శ్శా | ఖా | రు | దు | ఛ | య | షె | ఘ | ధ | భి |
| ఏ | యా | కీ | ను | ఆ | ప | ర | అ | రే | లీ | ఏ | న్ | ప | ర | ప |
| ఛ | ఎ | స్బో | ను | భ | న | ఫ్తా | లి | భ | ప | య | త | ఋ | ఛ | ఛ |
| ఇ | ఏ | య | బె | న్యా | మీ | ను | ఏ | శ | ఆ | దీ | నా | సె | భి | ఘ |
| మ్నా | జె | ర | హు | గా | దు | ఘ | హి | ఛ | సె | భ | య | రా | య | ధ |
| య | భ | పు | జి | ఛ | ఛ | భ | ఋ | భి | న | య | ఋ | శ | ధ | య |
| ధ | ధ | వ్వా | ల్పా | శ | ఛ | య | భ | ధ | తు | ప | ధ | శ | ఋ | ధ |
| ఆ | ధ | ధ | శ | ఘ | త | య | భి | ఘ | ఆ | ప | భి | ప | ఛ | ఆ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. యహలేలు
2. కహోతు
3. ఏరీ
4. ఇశ్శాఖారు
5. మనషే
6. యోబు
7. రోషు
8. లేయా
9. ఎస్బోను
10. సోహరు
11. హగ్గీ
12. నఫ్తాలి
13. యాకీను
14. గూనీ
15. రాహేలు
16. బెన్యామీను
17. గాదు
18. ఇమ్నా
19. ఆసెనతు
20. యోసేపు
21. నయమాను
22. ఇష్వీ
23. పల్లు
24. ఐగుప్తు
25. జెరహు
26. అరేలీ
27. దీనా
28. సెరెదు
29. పువ్వా
30. షేలా
31. జెబూలూను
32. జిల్పా
33. లేవి
34. మెరారి
35. ఇజ్రాయెల్
36. గోషెన్
37. సెరా
38. ఏహి